ముప్పాళ్ల మారింది

- అభివృద్ధిలో దూసుకుపోతున్న ముప్పాళ్ల గ్రామం..
- రూ.34.50కోట్లతో ఎత్తిపోతల పథకం
- రూ.3.37 కోట్లతో అభివృద్ధి పనులు
- డీబీటీ,నాన్ డీబీటీ ద్వారా గ్రామస్తులకు రూ.77.27కోట్ల లబ్ధి
- పట్టణానికి దీటుగా మౌలికవసతులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



ముప్పాళ్ల సమీపంలో నిర్మించిన ఎత్తిపోతల పథకం



గ్రామంలో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్



రైతు భరోసా కేంద్రం

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు ఊహించనిరీతిలో అభివృద్ధి చెందుతున్నాయి. గతంలో మౌలిక వసతులు కల్పిస్తేచాలు అనుకోగా, నేడు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్న పల్లెలను చూసి ప్రజలు అబ్బురపడుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలే కాదు..అభివృద్ధి పనుల కారణంగా సరికొత్త హంగులను సమకూర్చుకున్న ఊర్లను కూడా చూస్తున్నామని పేర్కొంటున్నారు. అందుకు చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామం అభివృద్ధిపథంలో దూసుకుపోతుండటమే నిదర్శమని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ గ్రామం టీడీపీకి అనుకూలంగా ఉండే ప్రధాన గ్రామం. అయినప్పటికీ పార్టీలు, కులాలు, మతాలకు తావు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఈ గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసి చూపుతున్నారు.

రైతుల కోసం ఎత్తిపోతల పథకం..

మండలంలో ఏడు గ్రామాల పరిధిలోని 5,800 ఎకరాల ఆయకట్టు భూములకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు రూ.34.50కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని సైతం నిర్మించి ఇటీవల ప్రారంభించారు. ఈ ఎత్తిపోతల పథకంతో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి..

ముప్పాళ్ల గ్రామంలో ఇప్పటికే రూ.కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ముఖ్యంగా రూ.87.20లక్షల వ్యయంతో రెండు సచివాలయ భవనాలు నిర్మించారు. రూ.43.60లక్షలతో రెండు రైతు భరోసా కేంద్రాలు, రూ.1.86 కోట్లతో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌తోపాటు ఎంపీ కేశినేని నాని నిధులు రూ.20లక్షలతో శ్మశానవాటిక ప్రహరీ నిర్మించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, బోరుపంపులు ఏర్పాటు చేశారు. జగనన్న కాలనీలో 50 మందికి ఇళ్లస్థలాలు కేటాయించి, ఇళ్లు మంజూరు చేయగా ఇళ్ల నిర్మాణాలు కూడా తుదిదశగా చేరుకున్నాయి. మరో 60 మందికి ఇళ్లస్థలాల మంజూరుకు అధికారులు, అవసరమైన చర్యలు చేపట్టారు. సీఎంగా జగనన్న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజలు అవసరమైన అన్ని మౌలికవసతులు కల్పించడంతోపాటు పట్టణాలకు దీటుగా గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

జగనన్న పాలనలో రూ.77.72కోట్ల లబ్ధి..

ముప్పాళ్ల గ్రామస్తులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలుచేసిన ఆయా పథకాల కింద ఇప్పటివరకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 77.72కోట్ల లబ్ధి చేకూరింది. ఆయా పథకాలకు సంబంధించి సచివాలయం-1 పరిధిలోని 8,971మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.26.97 కోట్లను అందించగా నాన్ డీబీటీ ద్వారా 11,428మంది లబ్ధిదారులకు రూ.33.42 కోట్లను అందించారు. ముప్పాళ్ల-2 గ్రామ సచివాలయం పరిధిలోని 2,815 మంది లబ్ధిదారులకు రూ.65.31 కోట్లను ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) ద్వారా అందించగా 4,232 మందికి 10.78కోట్లను నాన్ ద్వారా అందించి సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త చరిత్రకు నాంది పలికారనే చెప్పవచ్చు.



ముప్పాళ్లలోని సచివాలయ భవనం

వసతులు మెరుగుపడ్డాయి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతున్నాయి. గతంలో మౌలికవసతులు లేక నానా ఇబ్బందులుపడేవాళ్లం. కానీ నేడు గ్రామాలు కూడా పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతుండటం సంతోషకరం.

– నల్లాని వెంకట కృష్ణబాబు, గ్రామస్తుడు

లోఓల్టేజీ సమస్య పరిష్కారమైంది



ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలికవసతులు కల్పించారు. ముప్పాళ్ల గ్రామంలో గతంలో లేని విధంగా రూ. కోట్లలో అభివృద్ధి పనులు చేపట్టారు. ముఖ్యంగా 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం లోఓల్టేజీ సమస్య పరిష్కారమైంది.

– పెద్దినేని చందు, గ్రామస్తుడు

క్లుప్తంగా

రూ.11లక్షల విలువగల బైక్‌లు అందజేత



బూదవాడ(జగ్గయ్యపేట): గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు మట్టా ప్రతాపరెడ్డి 10మంది ప్రైవేట్ ఉద్యోగులకు గురువారం తన సొంత డబ్బు వెచ్చించి రూ.11లక్షల వెచ్చింది బైక్‌లు అందజేశారు. ఈసందర్భంగా మట్టా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామం నుంచి సమీపంలోని సిమెంట్ కర్మాగారానికి 10మంది ఉద్యోగులు ప్రతిరోజూ వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండటంతో వారికి బైక్‌లు అందించినట్లు తెలిపారు. గోవిందు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.4.98 లక్షలు



నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు గురువారం జరిగింది. దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయంలోని మూడు హుండీలను లెక్కించారు. మొత్తం 8నెలల 16రోజులకుగాను హుండీ ఆదాయం రూ.4,98,291తోపాటు 104 గ్రాముల వెండి వచ్చినట్లు ఈవో గంగాధర్ తెలిపారు. కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా సిహెచ్ హరి దుర్గా నాగేశ్వరరావు వ్యవహరించారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



పెనుగంచిప్రోలు: గ్రామంలోని తుఫాన్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి గురువారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, వెంకటనారాయణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నరసింహరావుపాలెం(వీరులపాడు) : మండలంలోని నరసింహారావుపాలెంలోని అగస్త్య పీఠంలో శ్రీలలితాదేవి అమ్మవారి ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. పీఠాధిపతి సుగుణానందస్వామీజీ, వేదపండితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. 108 యజ్ఞ కుండాలు ఏర్పాటు చేసి 432మంది దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ మొండితోక అరుణకుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తిసౌజన్య, కంచికచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, ఉపసర్పంచి పుసుపులేటి సాయి, ఎంపీటీసీ సభ్యుడు శీలం రమణారెడ్డి, పచ్చల కోటేశ్వరరావు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విప్ ఉదయభాను ప్రత్యేక పూజలు



నందిగామ: మండలంలోని దాములూరు కూడలి సంగమేశ్వరస్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో జీవధ్వజ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు దాములూరి శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో అమ్మవారి విగ్రహ, ధ్వజస్తంభ, దేవతామూర్తుల ప్రతిష్ఠలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పణ



కంచికచర్ల : స్థానిక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వార్షికోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు, సాయంత్రం సౌందర్యలహరి పారాయణం, ఉయ్యాల సేవ జరుగుతుందని ఆలయ అర్చకులు కాకాని పవన్‌బాబ్జి తెలిపారు. అర్చకులు హనుమంత్ సుమన్‌శర్మ, ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

విప్ ఉదయభాను



వలంటీర్లను సన్మానించిన అనంతరం వారితో విప్ సామినేని ఉదయభాను, ఎంపీపీ తదితరులు

వత్సవాయి : వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. వత్సవాయిలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విప్ ఉదయభాను ముఖ్యఅతిథిగా హాజరై వలంటీర్లకు సేవారత్న, సేవామిత్ర అవార్డులను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపేదవాడికి సంక్షేమ పథకాలను ఇంటివద్దకే అందించాలనే లక్ష్యంతో వలంటీర్ వ్యవస్థను అమలులోకి తెచ్చారన్నారు. మన రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ చూసిన ఇతరరాష్ట్రాలు కూడా ఇదే వ్యవస్థకు తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాయన్నారు. వలంటీర్లను చూసి ప్రతిపక్షాలు కుళ్లు కుంటున్నాయన్నారు. ఒకప్పుడు వలంటీర్లను మూటలు మోయడానికే అన్నవాళ్లు, ఇప్పుడు వాళ్ల సేవలను చూసి భయపడుతున్నారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం వలంటీర్ వ్యవస్థతోనే సాధ్యమైందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు మాదిరిగా కాకుండా కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా వలంటీర్ల వ్యవస్థ ద్వారా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న విషయాన్ని అందరూ గుర్తించాలని కోరారు. ప్రతినెల ఒకటో తేదీ తెల్లవారుజామునే తలుపుతట్టి మరీ లబ్ధిదారులకు పింఛన్లకు అందిస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. ఇంతటి సంక్షేమ పథకాలు అందించే సీఎం జగనన్నకు ప్రజలంతా తోడుగా నిలవాలని కోరారు. అనంతరం జనశిక్షణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుశిక్షణాకేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి,గ్రామ సర్పంచి భూక్యా సీతమ్మ, వైస్ ఎంపీపీలు కాటేపల్లి రామలక్ష్మి, కొలికపోగు వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు



శౌరిలమ్మ

జగ్గయ్యపేట అర్బన్: పేట డివిజన్‌లో శుక్రవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేట డివిజన్ కస్టోడియన్, బాలికల గురుకుల కళాశాల జేఎల్ శౌరిలమ్మ తెలిపారు. ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ పరీక్షల వివరాలను తెలిపారు. మొట్టమొదటిసారిగా ఆన్‌లైన్ స్ట్రీమింగ్‌తో ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, బోర్డు అధికారులు రాష్ట్రంలోని అన్ని సెంటర్లను సీసీ కెమెరాల పర్యవేక్షణలో పర్యవేక్షిస్తారని వివరించారు. ఈమేరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని శ్రీమతి గెంటేల శకుంతలమ్మ(ఎస్‌జీఎస్), వాగ్దేవి మహిళా కళాశాల, జేఆర్సీ కళాశాల, అమ్మాణి కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,485 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. మొదటిరోజున లాంగ్వేజ్ పరీక్ష అయినందున 1,399మంది హాజరవుతారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉదయం 8.30గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించబోమని స్పష్టంచేశారు. విద్యార్థులంతా ఈ విషయాలను గమనించి, సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె కోరారు.

నేడు రూ.27కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణంలోని 31 వార్డుల్లో రూ.27కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను ప్రారంభించనున్నారు. అన్నివార్డుల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైపులైన్లు, బ్రిడ్జిలు తదితర అభివృద్ధి పనులను విప్ ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి తెలిపారు. కౌన్సిలర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

రానున్న ఎన్నికల్లో విజయం వైఎస్సార్ సీపీదే

ఎంపీ కేశినేని నాని



విగ్రహావిష్కరణ అనంతరం ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ కేశినేని, ఎమ్మెల్సీ అరుణకుమార్

చౌటపల్లి(వీరులపాడు): రానున్న ఎన్నికల్లో టీడీపీ ఎన్ని అనైతిక పొత్తులతో వచ్చినా.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీనే ఘనవిజయం సాధిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. వీరులపాడు మండలం చౌటపల్లి గ్రామంలో రూ.20.80లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్‌తో కలిసి గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు. గ్రామంలో రెండుచోట్ల ఏర్పాటు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో రెండు వైఎస్సార్ విగ్రహాలను తనచేతుల మీదుగా ప్రారంభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించారని కొనియాడారు. డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా మహిళలను మోసంచేస్తే, వారి రుణాలను మాఫీచేసి వారికి అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ మాట్లాడుతూ నాటి టీడీపీ దుర్మార్గ పాలనకు చౌటపల్లిలో ఆపార్టీ నాయకుల కార్యకలాపాలే నిదర్శనమన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే టీడీపీ నాయకుల ఇంటిముందు నిలబడగా, నేడు అర్హత ఉంటే వలంటీర్లు నేరుగా ఇంటికి వచ్చి ఆయా పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్న వైనాన్ని గుర్తుచేశారు. ప్రజలకు మంచి జరిగితేనే తమకు ఓటెయ్యాలయని దమ్ముగా చెప్పిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. కార్యక్రమంలో వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షహనాజ్ బేగం, సర్పంచి పల్లెపోగు పుల్లయ్య, ఉప సర్పంచి కోట సంగయ్య, సొసైటీ అధ్యక్షులు కోట రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు మార్తమ్మ, కంచికచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షులు నువ్వుల విశ్వనాథం, పట్టూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 40 కుటుంబాలు



మాజీ సర్పంచి రాజుకి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఉదయభాను

దబ్బాకుపల్లి(వత్సవాయి) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వానికి రాష్ట్రంలోని పేదప్రజల అండ ఉందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. మండలంలోని దబ్బాకుపల్లిలో గురువారం రాత్రి ఆయన వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో ఆత్మీయసమావేశం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పాలమూలు రాజు ఆధ్వర్యంలో 40 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఉదయభాను పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలన చూసి టీడీపీ కార్యకర్తలు, వైఎస్సార్ సీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగనన్న ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని కోరారు. సర్పంచ్ కొట్టె నగేష్, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు సయ్యద్ బాబు, ఏఎంసీ డైరెక్టర్ పండగ శ్రీను, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రబ్‌హుస్సేన్, చెంబేటి రాజేష్, దారెల్లి శ్రీను, కొంగర కనకారావు, వత్సవాయి సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, భూక్యా రాజానాయక్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడిగా రామకృష్ణ ఎన్నిక



జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ నుంచి నియామకపత్రం అందుకుంటున్న రామకృష్ణ

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడిగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మామిళ్లపల్లి రామకృష్ణ ఎన్నికయ్యారు. వత్సవాయిలో గురువారం సంఘ సమావేశం జరిగింది. ఈసందర్భంగా జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొని రామకృష్ణను నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, రామకృష్ణకు నియామకపత్రం అందజేసి అభినందించారు.

విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండాలి..

వత్సవాయి: విశ్వబ్రాహ్మణులు అంతా ఐక్యంగా ఉండాలని విశ్వబ్రాహ్మణ సంఘ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక వాసవి కల్యాణ మండప ఆవరణలో సంఘ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా కొమరగిరి శ్రీనివాసరావు, మురుమురు అనంతాచారి, కోశాధికారిగా వజ్రాల నాగేశ్వరరావు, వత్సవాయి గ్రామ అధ్యక్షుడిగా తునికిపాటి సీతారామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని పేర్కొన్నారు. సంఘ క్రమశిక్షణా కమిటీ జిల్లా చైర్మన్ చల్లాల శివాజీ, జిల్లా కోశాధికారి పులికొండ సాంబశివరావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ధనుమూరి వెంకట లక్ష్మీనరసింహాచారి, పెనుగంచిప్రోలు మండల అధ్యక్ష, కార్యదర్శులు నంచర్ల గోపాలరావు, తునికిపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రోడ్లకు మహర్దశ



రోడ్డును ప్రారంభిస్తున్న విప్ ఉదయభాను, పక్కన రవికుమార్, గాంధీ, పద్మకుమారి తదితరులు

పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో రోడ్లకు మహర్దశ కలిగిందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులు రూ.1.50కోట్లతో వత్సవాయి నుంచి వయా వేమవరం మీదుగా పెనుగంచిప్రోలు వరకు నిర్మించిన రోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లలా సాగుతున్నాయన్నారు. గత టీడీపీ పాలనలో ఏఒక్క రోడ్డును కూడా పట్టించుకోలేదని విమర్శించారు. మండలంలోని అనిగండ్లపాడు-శివాపురం, అనిగండ్లపాడు-గుమ్మడిదుర్రు రోడ్డు నిర్మాణ పనులు రూ. 2కోట్లతో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పెనుగంచిప్రోలు నుంచి హైదరాబాద్‌కు త్వరలో ఏసీ బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. రూ.14 కోట్లతో శ్రీతిరుపతమ్మవారి ఆలయం వద్ద, మునేరు అవతల మామిడి తోటలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. జాతీయ రహదారిపై షేర్‌మహ్మద్‌పేట క్రాస్‌రోడ్స్ వద్ద రూ.కోటితో హైవే బస్టాండ్ నిర్మాణం పూర్తి కావచ్చిందన్నారు. గౌరవరం వద్ద ప్రమాదాల నివారణా చర్యల్లో భాగంగా రూ.2 కోట్లతో రహదారి పనులు పూర్తి చేసినట్లు వివరించారు. వత్సవాయి మండలం కంభంపాడులో కల్యాణ మండపం నిర్మాణ పనులను త్వరలో చేపడతామన్నారు.

జగనన్న పాలనలో ఇప్పటి వరకు రూ.2.60లక్షల కోట్లు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారన్నారు. రూ.1460 కోట్లతో రైల్వే డబ్లింగ్ పనులకు టెండర్లు పిలిచారని, పనులు కూడా జరుగుతున్నాయన్నారు. దీంతో ప్యాసింజర్ రైలు త్వరలో మన ప్రాంతానికి రావడంతోపాటు మక్కపేట-భీమవరం మధ్యలో రైల్వేస్టేషన్ కూడా వస్తుందన్నారు. జగ్గయ్యపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని నానిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవి కుమార్, సర్పంచి వేల్పుల పద్మకుమారి, పెనుగంచిప్రోలు, వత్సవాయి ఎంపీపీలు మార్కపూడి గాంధీ, కె.రమాదేవి, పెనుగంచిప్రోలు, వత్సవాయి జెడ్పీటీసీ సభ్యులు వూట్ల నాగమణి, ఏసుపోగు దేవమణి, పార్టీ మండలాధ్యక్షులు కనకపూడి భాస్కరరావు, గుత్తా శంకరరావు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాదల వీరయ్యచౌదరి, జిల్లా ఎస్సీసెల్ సభ్యులు జి వడ్డీకాసులు, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, పార్టీ మండల మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, ఆలయ మాజీ చైర్మన్ లగడపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు జాన్‌మియా పాల్గొన్నారు.

ముగిసిన శిలువగిరి మహోత్సవాలు



వాక్యోపదేశం చేస్తున్న పీఠాధిపతి జోసఫ్ రాజరావు

నందిగామ : క్రైస్తవులు అన్ని విషయాల్లో ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని విజయవాడ మేత్రాసన పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ తెలగతోటి జోసఫ్ రాజారావు సూచించారు. పట్టణ శివారుల్లోని పల్లగిరి కొండపైగల శిలువగిరి మహోత్సవాల్లో గురువారంతో ముగిశాయి.జోసఫ్ రాజారావు సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. ఈ సందర్భంగా వాక్యోపదేశం చేస్తూ, క్రైస్తవం మతం కాదని, పరలోక రాజ్యానికి చేర్చే మార్గమని బోధించారు. క్రీస్తును మంచి మనస్సుతో ఆరాధించాలని సూచించారు. విచారణ గురువు రెవరెండ్ ఎం .ఫిలోమెన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మహోత్సవాలకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నందిగామ డివిజన్
79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)
Office mail : sakshiads@gmail.com